క్లుప్తంగా

ఘనంగా లక్ష్మీనరసింహ స్వామి ఉత్సవాలు



లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుంటున్న మంత్రి ఉషశ్రీచరణ్

కంబదూరు: మండలంలోని కదిరిదేవరపల్లి గ్రామంలో జరుగుతున్న లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాల్లో రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ పాల్గొన్నారు. పౌర్ణమి సందర్భంగా మంగళవారం రాత్రి జరిగిన కదిరి పున్నమి పూజల్లో మంత్రి పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ తిమ్మరాజమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు గోవిందు, శంకరప్ప, భీమేష్, హరినాథ్, గంగాధర్, హనుమంతరాయుడు, ధనశేఖర్‌రెడ్డి, నాగిరెడ్డి, చిత్తప్ప, కిష్టప్ప, మీసప్ప పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

బొమ్మనహాళ్: మండల కేంద్రంలో ఈనెల 5వ తేదీన రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురు గాయపడిన విషయం తెలిసిందే. ఇందులో బళ్లారికి చెందిన అనిల్ కుమార్ (35) అనే వ్యక్తి బళ్లారి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్‌ఐ శివ తెలిపారు. మృతుడు అనిల్‌కుమార్ రాంగ్‌రూట్లో వెళ్లి ఆంజనేయులు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టినట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నామన్నారు.

అగ్ని ప్రమాదంలో టెంకాయ చెట్ల దగ్ధం



మంటలను అదుపు చేస్తున్న ఫైర్ సిబ్బంది

కళ్యాణదుర్గం: పట్టణంలోని బిలాల్ మసీదు సమీపంలో మధు శంకర్‌కు చెందిన టెంకాయ చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ సంఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. బాధితుడు ఫైర్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో.. ఫైర్ ఆఫీసర్ నజీర్ అహమ్మద్, ఎల్‌ఎఫ్‌సీ సాదిక్ వలి సిబ్బందితో కలిసి మంటలను అదుపు చేశారు. అగ్ని ప్రమాదం వల్ల సుమారు రూ.20 వేల వరకూ ఆర్థిక నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు.

ఎస్సీ వర్గీకరణతోనే మాదిగల అభివృద్ధి

కుందుర్పి: ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలు అన్ని విధాలా అభివృద్ధి చెందేందుకు ఆస్కారముందని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు చెన్నోళ్ల తిరుపాల్, ఎంపీపీ నాగరాజు తదితరులు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాదిగల సంగ్రామ పాదయాత్రను ప్రారంభించారు. 2014లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి నేటికి స్పందించిన పాపాన లేదన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బాబు, వన్నూరుస్వామి, రమేష్, మారుతి, వెంకటేశులు, చెలిమప్ప, గంపల రామాంజి తదితరులు పాల్గొన్నారు.

నేడు రాయదుర్గంలో ఇస్తెమా



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న నిర్వాహకులు

రాయదుర్గంటౌన్: స్థానిక బళ్లారి రోడ్డులోని నేషనల్ ఫంక్షన్ హాల్ పక్కన ఇస్తెమాకు (ముస్లిం ధార్మిక సమ్మేళనం) వేదిక సిద్ధమైంది. గురు, శుక్రవారాలు (రెండురోజుల పాటు) జరగనున్న ఇస్తెమాకు కర్ణాటకలోని హొస్పేట్, బళ్లారి, రాయదుర్గం డివిజన్ల పరిధిలోని వేలాది మంది ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో తరలిరానున్నారు. గురువారం జోహర్ నమాజ్ నుంచి పూర్తిస్థాయిలో ఇస్తెమా ప్రారంభం అవుతుంది. ధార్మిక సదస్సుకు ఢిల్లీ నిజాముద్దీన్ నుంచి మౌలానా, బెంగళూరు నుంచి అల్తాఫ్‌సాబ్, బెల్గాం హిదాయత్, తుమకూరు నుంచి జుబేర్‌సాబ్ హాజరై ప్రసంగించనున్నారు. బుధవారం ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ముతవల్లి బాషాసాబ్, ఇస్మాయిల్, జాకీర్, దాదు, రహంతుల్లా, ముస్తఫా తదితరులు పర్యవేక్షించారు.

చలివేంద్రం ఏర్పాటు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ఏడీసీసీ బ్యాంక్ వద్ద బలిజ సంఘం రాయల్ యువసేన ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వేసవి తీవ్రత అధికమవుతున్న దృష్ట్యా రద్దీ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో రాయల్ యువసేన అధ్యక్షుడు వెంకటస్వామినాయుడు, బలిజ సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికే ప్రాధాన్యం

- రూ.29.73 కోట్లతో మున్సిపాలిటీ బడ్జెట్ రూపకల్పన
- ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కసరత్తు
- ఇప్పటికే రూ.20 కోట్లతో డీపీఆర్



రాయదుర్గం మున్సిపల్ కార్యాలయం

రాయదుర్గం: పట్టణ ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా 2023–24 ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ సిద్ధమైంది. అన్నీ వార్డులకు సమ ప్రాధ్యానత ఇస్తూ అధికారులు, పాలకులు కీలక చర్యలు చేపట్టారు. గతేడాదికి భిన్నంగా అంచనాలకు మించి బడ్జెట్‌లో మార్పులు, చేర్పులు చేశారు.

2022–23లో రూ.22.93 కోట్లకు ఆమోదం లభిస్తే.. ఈ ఏడాది ప్రజా అవసరాల దృష్ట్యా మరో రూ.7 కోట్లు అదనంగా చేర్చి రూ. 29.93 కోట్లతో సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేశారు. గతంలో ఉన్న పరిస్థితులకు భిన్నంగా రాబడులు, వ్యయాలను దృష్టిలో ఉంచుకుని వచ్చే ఏడాది బడ్జెట్‌ను స్థిరీకరించారు. 2022–23లో ప్రారంభ నిల్వ మొత్తం రూ.9.52 కోట్లు ఉంటే అంచనా లక్ష్యం రూ.20.19 కోట్లకు కేటాయించారు. అందులో ఇప్పటికే రూ.22.62 కోట్లను ఖర్చు చేయగా.. మిగులుగా ఉన్న రూ.7.15 కోట్లను కొత్త బడ్జెట్‌లో ప్రారంభ నిల్వగా చేర్చారు. దీంతో రూ.35.89 కోట్లకు నిధుల వ్యయం పెరిగింది. ఇందులోనూ మిగులు అంచనా రూ.99 లక్షలు చూపారు. 2022–23లో జనరల్ ఫండ్ రెవెన్యూ ఆదాయం రూ.12.94 కోట్లు నిర్దేశించగా.. ఈ ఏడాది దాన్ని రూ.14 కోట్లకు పెంచారు. మున్సిపల్ సాధారణ నిధుల నుంచి వాటర్ సప్లయ్, డ్రైనేజీ, రోడ్లు, స్ట్రీట్ లైట్స్, రిక్రియేషన్ ఫెసిలిటీస్ కోసం నిధులు వెచ్చిస్తారు. అలాగే పార్కులు, కమ్యూనిటీ హాల్స్, బిల్డింగుల నిర్వహణకు ఈ ఆర్థిక సంవత్సరం నిధులను పెంచనున్నారు. ఎప్పటిలాగే ప్రజాప్రయోజనాల నిమిత్తం, స్లమ్స్ కోసం 40 శాతం, షెడ్యూల్డ్ క్యాస్టుల కోసం 15 శాతం, ఎస్టీల కోసం 7.50 శాతం, స్త్రీ, శిశు సంక్షేమం కోసం 5 శాతం, డిసేబుల్డ్ కోసం 3 శాతం మదింపు చేయనున్నారు. ఈ కారణంగా పట్టణం వేగంగా అభివృద్ధి వైపు పయనిస్తుండడంతో అన్ని వర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నిధుల మంజూరుకు డీపీఆర్ సిద్ధం

పట్టణంలో తీవ్ర సమస్యగా మారిన ముంపు కాల నీల్లో శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. దీనిపై ఇంజినీరింగ్ అధికారులతో నివేదికలు సిద్ధం చేయించి ఇప్పటికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి విప్ కాపు రామచంద్రారెడ్డి తీసుకెళ్లారు. దీనిపై ప్రత్యేక కమిటీ బృందం పట్టణంలో పర్యటించి నిధుల మంజూరుకు కావాల్సిన డీపీఆర్‌ను సిద్ధం చేశారు. ఈ కారణంగా రూ.20 కోట్ల నిధులకు త్వరలో ఆమోద యోగ్యం లభించనుంది.

ప్రజా అవసరాల మేరకే బడ్జెట్



పట్టణ ప్రజల అవసరాల మేరకే 2023–24 బడ్జెట్‌ను రూపకల్పన చేశాం. కౌన్సిల్ ఆమోద యెగ్యానికి ప్రణాళికలు కూడా సిద్ధం చేశాం. మార్చి ఆఖరి నాటికి 2022–23 బడ్జెట్ నిధులను అవసరమైన ప్రతి వాటికి వినియోగించేలా చర్యలు చేపట్టాం. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది బడ్జెట్‌లో ఎక్కువ శాతం నిధులు కేటాయించాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే రాబడిని కూడా ప్రజా అవసరానికే ఖర్చు చేసేలా చర్యలు చేపట్టాం.

– దివాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్

సీసీ రోడ్లు, డ్రైన్ల పూర్తి



ఇప్పటికే గడప గడపకూ మన ప్రభుత్వం ద్వారా ప్రతి సచివాలయం పరిధిలో రూ.20 లక్షలను అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తున్నాం. ప్రతి వార్డులోనూ ప్రజా అవసరాల మేరకు సీసీ రోడ్లు, డ్రైన్లు పూర్తి చేయిస్తున్నాం. టీడీపీ హయంలో రూ.30 కోట్ల విద్యుత్ బకాయి పెట్టారు. దాన్ని మన ప్రభుత్వం చెల్లించాల్సి వచ్చింది. ఆ నిధులే ఉండి ఉంటే మరింత శాశ్వత అభివృద్ధి పనులు జరిగి ఉండేవి.

– కాపు రామచంద్రారెడ్డి, ప్రభుత్వ విప్

తిప్పేరుద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

కుందుర్పి: వదనకల్లు గురు తిప్పేరుద్రస్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. గంగపూజ, అగ్ని హోమం, గ్రామోత్సవం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం మధ్నాహ్నం 3 గంటలకు స్వామి వారి బ్రహ్మరథోత్సవం జరగనుంది. జాతర్లో పశువుల అమ్మకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇప్పటికే 20 వేల పశువులు విక్రయాలకు సిద్ధంగా ఉన్నాయి. 13న రాత్రికి పూల రథోత్సవం, వెండి పల్లకీ ఉత్సవం వైభవంగా చేపడుతారు.

పూరి గుడిసె దగ్ధం



కణేకల్లు: బెణికల్లు గ్రామంలో బుధవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధమైంది. వివరాలు.. గ్రామానికి చెందిన మారెన్న పూరిగుడిసెలో నివాసముంటున్నాడు. వంద్రమ్మ తన 5 నెలల పసికందును ఇంట్లో పడుకోబెట్టి ఇంటి ముందు వేరే పనిలో నిమగ్నమైంది. ఇంతలోనే సర్వీసు ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు వ్యాపించాయి. అప్రమత్తమైన ఆమె పసికందును తీసుకొని బయటికొచ్చింది. మంటలు ఒక్కసారిగా వ్యాపించడంతో పూడిసె మొత్తం కాలిబూడిదైంది. టీవీ, రైస్ కుక్కర్, బియ్యం బస్తాలు, బట్టలు, ఫ్యాన్‌తో పాటు వంట సామగ్రి కాలిపోవడంతో రూ.70 వేల వరకూ నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు.

జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



వజ్రకరూరు: పట్టభద్రులను ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కంబదూరులో ఎన్నికల కరపత్రాలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



విడపనకల్లు: పాలికిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేస్తున్న దృశ్యం

ఉరవకొండ: పట్టణంలో 20వ వార్డులో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డి తరఫున పార్టీ నాయకులు బుధవారం విస్తృతంగా ప్రచారం చేపట్టారు. స్థానిక గాంధీచౌక్, చౌడేశ్వరీ కాలనీ, 1, 2, 3 వార్డుల్లో పార్టీ నాయకులు ఓట్లు అభ్యర్థించారు. వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, గెలిపించాలని పార్టీ పట్టణ కన్వీనర్ ఓబుళేసు, మాజీ జెడ్పీటీసీ తిప్పయ్య కోరారు. చౌడేశ్వరీ కాలనీలో ఎంపీపీ చందాచంద్రమ్మ, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సచివాలయ కన్వీనర్ ఆసీఫ్ ప్రచారం చేపట్టారు.

- కంబదూరు: వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు జోరుగా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. బుధవారం మండల కేంద్రంలో సచివాలయాల మండల కన్వీనర్ సాకే గంగాధర్ ఆధ్వర్యంలో జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, బీసీ, రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, నీలి శంకరప్ప తదితరులు ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమం నాయకులు మీసేవ కుమార్,బాగేపల్లి చంద్ర,రిజ్వాన్,రామస్వామి,మైనార్టీ నాయకులు ఫయాజ్, కిరణ్, వసంతరాయుడు, దాదు, క్రాంతి, చెన్నకేశవులు, ఈడిగ మారుతి, వంశీ తదితరులు పాల్గొన్నారు.
- విడపనకల్లు: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని మండల కన్వీనర్ బసన్న, ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు, జేసీఎస్ మండల కన్వీనర్, పార్టీ రాష్ట్రనేత భరత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భీంరెడ్డి, గాజుల చిన్న వెంకటేశులు తదితరులు బుధవారం విస్తృతంగా ప్రచారం చేశారు. గడేకల్లు, పాలికి గ్రామాల్లో పట్టభద్రులను కలిసి, ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఓబుళేసు, సర్పంచు సుశీల, జయసింహ, పెద్ద వెంకటేశులు, మనో విశ్వాశ్ రెడ్డి, ప్రసాదురెడ్డి, నాగిరెడ్డి, వరదారెడ్డి, మల్లయ్య స్వామి, అంగడి శ్రీనివాసులు, బోయ వెంకటేశులు, బోయ సుంకన్న, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.
- గుమ్మఘట్ట: మండలంలో కె.పి.దొడ్డి గ్రామంలో సర్పంచ్ రమేష్, గలగల గ్రామంలో ఎంపీటీసీ సభ్యుడు పరమేష్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ తరఫున బరిలో ఉన్న వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిని గెలిపించాలని పట్టభద్రులు, సచివాలయ సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో నాయకులు పైదొడ్డి ఈరన్న తదితరులు పాల్గొన్నారు.
- వజ్రకరూరు: మండలంలోని తట్రకల్లు, కమలపాడు, వజ్రకరూరు తదితర గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రాచన్న గౌడ్, ఎంపీపీ రమావత్‌దేవి, వజ్రకరూరు సర్పంచు మోనాలిసా, మండల కార్యదర్శి నల్లబోతుల రాజు, బీసీ సెల్ కార్యదర్శి వీరభద్రగౌడ్, దేవాలయ కమిటీ సభ్యులు నారాయణ, సీనియర్ నాయకుడు సూరప్ప, ఎంపీటీసీ రామకృష్ణ, సచివాలయ కన్వీనర్లు మనోహర్, మునిస్వామి, లింగరాజు, పట్టారాజు, గృహసారథులు సునిల్, మస్తాన్ పాల్గొన్నారు.
- బ్రహ్మసముద్రం: వైఎస్సార్‌సీపీ తరఫున బరిలో ఉన్న వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిని గెలిపించాలని పట్టభద్రులు, సచివాలయ సిబ్బందిని రాష్ట్ర లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ప్రభావతి తదితరులు ఓటర్లను కోరారు. బుధవారం మండలంలోని బైరవానితిప్ప గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు దేవరాజు, డీలర్ శంకర్‌రెడ్డి, జయన్న, యేసేప్, ఆనంద్, నీలాంజినేయులు, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.
- రాయదుర్గం రూరల్: వైఎస్సార్‌సీపీ బలపరచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ వెన్నపూస రవీంద్రారెడ్డి , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ, పార్టీ మండల కన్వీనర్ హొన్నే మల్లికార్జున వద్రహొన్నూరు గ్రామంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో 74 ఉడేగోళం సొసైటీ అధ్యక్షులు కె. భీమన్న, ఎంపీటీసీ అరుణ్ కుమార్, వీరాపురం ఈడిగ ప్రకాష్, కూర్మారెడ్డి, గ్రామదట్ల పాటిల్ రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

ఏపీకి పెట్టుబడులు రావడం హర్షణీయం



జీఐఎస్ సమ్మిట్ సక్సెస్‌పై సంబరాలు చేసుకుంటున్న మంత్రి కేవీ ఉషశ్రీచరణ్, తదితరులు

కళ్యాణదుర్గం: రాష్ట్ర అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బాటలు వేస్తున్నారని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ స్పష్టం చేశారు. విశాఖలో ఇటీవల ఏపీ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయవంతం కావడంతో బుధవారం పార్టీ కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యావత్ దేశం ఏపీ వైపు చూస్తోందన్నారు. ఎన్నడూ లేని విధంగా సీఎం వైఎస్ జగన్ జీఐఎస్ సమ్మిట్ ఏర్పాటు చేసి, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించడం గొప్ప విషయమన్నారు. అంబానీ, అదానీ, జిందాల్ వంటి పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులకు సానుకూలంగా ముందుకు రావడం శుభపరిణామన్నారు. ఏపీలో ఏకంగా రూ.13 లక్షల కోట్లు పెట్టేందుకు ముందుకు రావడం రాష్ట్ర అభివృద్ధికి సూచికన్నారు. దేశంలో అత్యధికంగా కోస్టల్ ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏపీ అని తెలియజేశారు. ఇప్పటికే 6 పోర్టులు, కొత్తగా మరో 4 పోర్టులు వస్తున్నాయన్నారు. 6 ఎయిర్‌పోర్టులతో పాటు నీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులు పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ఉన్నాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో పరిశ్రమల రాకతో 11.43 శాతం జీఎస్‌డీపీ వృద్ధి రేటు పెరిగిందన్నారు. ఇండస్ట్రియల్ కారిడార్ల ఏర్పాటుతో స్థానికంగా లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మార్కెట్ యార్డు చైర్ పర్సన్ బిక్కి నాగలక్ష్మి, ఎంపీపీలు మారుతమ్మ, చంద్రశేఖర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ అర్చన, నాయకులు సుధీర్, తిరుమల వెంకటేశులు, షేక్షావలి, బిక్కి హరి, అప్జల్, లక్ష్మన్న, హేమ, సోమనాథ్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, పెరుగుపాళ్యం తిమ్మరాజు, కేశవగౌడ్, రామకృష్ణ, హబీబ్ పాల్గొన్నారు.

ప్రణయ్ రెడ్డి నియామకంపై సంబరాలు



ఉరవకొండలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న నాయకులు

ఉరవకొండ/కూడేరు/విడపనకల్లు: వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అనంతపురం, సత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల జోనల్ ఇన్‌చార్జ్‌గా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తనయుడు వై.ప్రణయ్‌రెడ్డిని నియమించడంతో ఉరవకొండలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద సంబరాలు జరుపుకున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగం నాయకులు సింగాడి ధనంజయ, వడ్లసలీం, మీరంబాషా, వెంకట్‌రెడ్డి, గోపి, పురుషోత్తం, లతీఫ్, వశికేరి రమేష్, బసన్న, నాయకులు పామిడి సలీం, పురుషోత్తం, వైస్ ఎంపీపీ నరసింహులు, ఉప సర్పంచ్ వన్నప్ప, పట్టణ కన్వీనర్ ఓబుళేసు, సచివాలయ కన్వీనర్ ఆసిఫ్, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, టౌన్ బ్యాంకు అధ్యక్షుడు కుళ్లాయి స్వామి, మాజీ జెడ్పీటీసీ తిప్పయ్య పాల్గొన్నారు. అలాగే కూడేరు మండలంలోని కమ్మూరులో సర్పంచ్ రంగారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. విడపనకల్లు మండలం గడేకల్లు గ్రామంలో ఎంపీపీ కరణం పుష్పావతి, మండల కన్వీనర్ బసన్న, రాష్ట్ర నేత భరత్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుశీల, ఎంపీటీసీ ఓబులేసు, మాజీ సర్పంచ్ భీంరెడ్డి, నాయకులు ఉమాశంకర్, ప్రసాద్, హేమంత్, మార్కెట్ యార్డు డైరెక్టర్ రమేష్, దేవేంద్ర, వెంకటేశులు గోపాల్, అశోక్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, సురేష్, మనోహర్, లాలెప్ప, మహేశ్, హేమంత్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే విశ్వ

ఉరవకొండ: స్థానిక రేణుమాకులపల్లి రహదారి వద్ద ఉన్న శ్రీవాణి విద్యానికేతన్ స్కూల్‌లో బుధవారం మాజీ ఎమ్మెల్యే వశికేరి గోపీనాథ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 15వ వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జున, వజ్రకరూరు జెడ్పీటీసీ వశికేరి తేజ, వశికేరి రమేష్, పంచాయతీ కార్యదర్శి వశికేరి మహేష్, వాణి విద్యానికేతన్ విద్యాసంస్థల ప్రతినిధి రఘురాములు సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మోగా వైద్య శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి ప్రారంభించారు. నంద్యాల శాంతిరాం ఆసుపత్రి సహకారంతో ఉచిత గుండె, కంటి, మోకాలు, భుజము, మెడ సమస్యలకు శస్త్ర చికిత్సలు చేశారు. దాదాపు 150 మందిని వైద్య నిపుణులు గుండె, కంటి శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. మాజీ ఎమ్మెల్యే విశ్వ మాట్లాడుతూ.. వశికేరి మల్లికార్జున నియోజకవర్గ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడానికి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ బ్యాంకు ఓబుళేసు, ఎంపీపీ, వైఎస్ ఎంపీపీలు చంద్రమ్మ, నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సర్పంచ్, ఉపసర్పంచులు లలితమ్మ, వన్నప్ప, మాజీ ఎంపీపీ, జడ్పీటీసీలు ఏసీఎర్రిస్వామి, తిప్పయ్య, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు పాల్గొన్నారు.

రైతులతో లైన్ ఇన్‌స్పెక్టర్ దురుసు ప్రవర్తన

కూడేరు: మరుట్ల విద్యుత్ సబ్‌స్టేషన్ లైన్ ఇన్‌స్పెక్టర్ దేవసాయం రైతులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఉదిరిపికొండ తండాకు చెందిన రైతులు హనుమంత నాయక్, ఛత్రే నాయక్ బుధవారం ఆవేదన వ్యక్తం చేశారు. 25 కేవీ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కొంత డబ్బు కూడా ఇచ్చామని, త్వరగా ఏర్పాటు చేయాలని గట్టిగా అడిగితే ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నాడని తెలిపారు. ఈ విషయాన్ని ఇన్‌చార్జ్ ఏఈ గౌస్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి రైతులకు ఇబ్బందులు లేకుండా సిబ్బంది ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసేలా చూడాలని కోరారు.

ఘనంగా మారెమ్మ జాతర

కణేకల్లు: మండలంలోని 43 ఉడేగోళం గ్రామంలో బుధవారం మారెమ్మ దేవి జాతర ఘనంగా జరిగింది. అమ్మ వారికి కుంకుమార్చన, ఆకుపూజ, మంగళారతి తదితర పూజలు నిర్వహించారు. అర్ధరాత్రి దేవరపోతును బలివ్వగా... ఉదయం గ్రామస్తులు పొట్టేళ్లను బలిచ్చారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షులు పైనేటి తిమ్మప్పచౌదరి, మాజీ అధ్యక్షుడు మారెన్న, నాయకులు వేమన, గోపాల్, వెంకటేశులు, గోవిందరాజులు, రామచంద్రప్ప తదితరులు ఆలయంలో పూజలు చేయించారు.

ఘనంగా మహిళా దినోత్సవం

రాయదుర్గం/ఉరవకొండ రూరల్/కూడేరు/ఉరవకొండ/కంబదూరు/వజ్రకరూరు/రాయదుర్గం రూరల్: కళ్యాణదుర్గం, రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కూడేరు మండలం చోళసముద్రంలో ఆర్డీటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆర్డీటీ మహిళా విభాగం డైరెక్టర్ విశాల ఫెర్రర్ పాల్గొన్నారు. మహిళలతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. పురుషులకు ధీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆర్డీటీ సంస్థ వికలాంగుల డైరెక్టర్ రఫీక్ కోరారు. కంబదూరులోని జోగిని కాలనీలో ఆర్డీటీ ఆధ్వర్యంలో మహిళలు ప్లకార్డులతో నినాదాలు చేశారు. అలాగే ఉరవకొండ, కూడేరు, బొమ్మనహాళ్, వజ్రకరూరులో ప్రజాప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్నారు. దిశ చట్టం, బాల్య వివాహాల నిర్మూలనపై అధికారులు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. విద్యార్థినులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అలాగే మహిళలను సత్కరించి స్వీట్లు పంచారు.



కూడేరు: మాట్లాడుతున్న విశాల ఫెర్రర్



బొమ్మనహాళ్: బొల్లనగుడ్డంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, మహిళలు



రాయదుర్గం రూరల్: మాట్లాడుతున్న చందం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం హేమలత